## SAMPLE QUESTION PAPER 2016-17

# తెలుగు

# TELUGU

**(Code:107)** **Marks: 100**

**Class: XII** **Time : 3Hrs**

---

### విభాగం – ఎ

**1అ) ఈ క్రింది పద్యపాదాలలో ఒకదానికి గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయుము. 1×5=5**

i) ఆకాశమ్మది చీకటిల్లు శశిలారార్కావళున్ మిణ్గురున్

ii) శిరము ఖండించె దివిజులు చెంగలింప

**ఆ) క్రింది వాటిలో రెండింటికి అలంకార గుర్తించి లక్షణ సమన్వయం చేయుము. 2×5=10**

i) నా శిరమున పోసి కొంటిని నశింపని దు:ఖపుటగ్ని ఖండముల్.

ii) ఓ రాజా! నీకీర్తి హంసవలె ఆకాశగంగలో ఓలలాడుచున్నది.

iii) మహాత్ముల సాంగత్యం వల్ల అల్పులకు కూడా గౌరవం లభించును పూలతో దారం కూడా తలకెక్కును కదా!

**2 ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించుము. 1×7=7**

God is the ocean of virtues. If you are burning with any vice, take the holy dip in that ocean. God is within you, just like the fragrance in a flower, images in a mirror. Peace and happiness are credited in your account when God is remembered, but debited when he is forgotten.

### విభాగం – బి

**3 క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము 5×2=10**

తొలి తెలుగు రాజులు శాతవాహనులు. వారి రాజధాని ధాన్యకటకం. దీన్ని ధరణికోట అనికూడా అనేవారు. కాలక్రమేణ దాన్నే అమరావతిగా పిలవడం ప్రారంభమైంది.

క్రీ॥శ॥ మొదటి శతాబ్దిలో అమరావతి ప్రాంతంలో దొరికిన శాసనంలో 'నాగబు' అనే తెలుగు పదం తొలిసారిగా కనిపించింది. నాగబు అంటే నాగజాతి అని అర్థం. అంటే ఒకటవ శతాబ్ది నాటికే అమరావతి మహానగరంగా విరాజిల్లిందన్నమాట! గలగలాపారే కృష్ణమ్మ ఒడ్డున వర్ధిల్లిన అమరావతి నగరానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. మెగస్తనీసు తన "ఇండికా" గ్రంథంలో అమరావతి గురించి ప్రస్తావించాడు. చంద్రగుప్తమౌర్యుని కాలం నాటికే ఆంధ్ర సామ్రాజ్యం ప్రబలంగా ఉన్నట్లు తెలియజేశాడు. అశోకునికి పూర్వమే అమరావతిలో బౌద్ధస్తూపమున్నట్లు తెలుస్తోంది.

శాతవాహనుల తొలిరాజధాని ప్రతిష్టానపురం. వారు క్రీ॥శ॥ 1వ శతాబ్దంలో తూర్పుదిశగా విస్తరించిన తరువాత కృష్ణానది ఒడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా చేసుకొని క్రీ॥శ॥ 220 వరకు పరిపాలించారు. గౌతమీపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి మొదలైన శాతవాహన రాజుల కాలంలో అమరావతి

ఎంతో అభివృద్ధిని పొందింది. తరువాతి కాలంలో ఇక్ష్వాకులు, పల్లవులు, చాళుక్యులు, విష్ణుకుండినులు కూడా అమరావతిని అభివృద్ధిపరిచారు. తదనంతరం అమరావతిని కోటబేతరాజ వంశజులు పరిపాలించారు. కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమదేవికీ కోటరాజులకూ సంబంధ భాంధవ్యాలుండేవి. తదనంతర కాలంలో ఢిల్లీ సుల్తానులు, బహమని సుల్తానులు, విజయనగర రాజులు ఇలా వివిధ పాలకుల పాలనలో అమరావతి ప్రభవం తగ్గింది. కొండపల్లిని జయించిన విజయయాత్రలో విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అమరావతిలోని అమరలింగేశ్వరస్వామిని దర్శించి విలువైన కానుకలు సమర్పించినట్లు శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. తరువాత క్రీ॥శ॥ 1798లో స్థానిక జమిందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడుగారు అమరావతిని అత్యంత వైభవోపేతమైన రాజధాని నగరంగా తీర్చిదిద్దారు.

**ప్రశ్నలు:**

i) అమరావతి ఎక్కడవెలసినది? దాని ప్రస్తావన ఏ గ్రంథంలో కలదు?

ii) ఏఏ శాతవాహన రాజులపాలనలో అమరావతి అభివృద్ధి చెందినది?

iii) కాకతీయ సామ్రాజ్ఞి ఎవరు? ఆమెకు ఎవరితో సంబంధాలు ఉండేవి?

iv) కొండపల్లెని జయించినది ఎవరు? ఆయన అమరలింగేశ్వర స్వామిని దర్శించినట్లు ఎట్లు తెలుస్తున్నది?

v) శాతవాహనుల రాజధాని ఏది? నాగబు అనే తెలుగు పదం ఎక్కడ కన్పించింది?

## విభాగం – సి

**4 ఈ క్రింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండువందల పదాల్లో వ్యాసం వ్రాయుము. 1×10=10**

i) ఉగ్రవాదం – నివారణోపాయాలు

ii) నవసమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర

iii) ఆధునిక సాంకేతిక విజ్ఞానం – సమాజముపై ప్రభావం

## విభాగం – డి

**5 క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాన్ని వ్రాయుము. 1×4=4**

i) ఆరోజులలో తన బిడ్డల కంటే మమ్ములను ఎంతో జాగ్రత్తగా చూచుకొనేవాడు.

ii) అవి వూరికే నేర్చుకుంటే వచ్చే విద్యలు కావు

**6 క్రింది వానిలో రెండింటికి సమాధానాలు వ్రాయుము. 2×5=10**

i) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు వివరింపుము?

ii) డిక్టేటర్ చిత్రంలోని అంత్యోపన్యాస సారాంశం ఏమిటి?

iii) యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని, పూర్వవైభవాన్ని ఎద్దు వివరించిన విధానాన్ని తెలుపుము?

**7 క్రింది వానిలో ఒకప్రశ్నకు సమాధానం వ్రాయుము. 1×8=8**

i) కొమరయ్య పాత్రవైశిష్ట్యాన్ని వివరిస్తూ కనువిప్పు నాటిక సారాంశం తెలుపుము?

ii) క్రొత్త ఆఫీసరు ఆఫీసును సంస్కరించడానికి ఎన్నుకొన్న మార్గాన్ని వివరిస్తూ ఎక్కడి గొంగళి అక్కడనే నాటికలో అవినీతి తీరుతెన్నులను రచయిత ఎలా వివరించిరి?

**8 క్రింది వానిలో ఒకపద్యాన్ని పరిచయం చేసి అన్వయక్రమంలో ప్రతిపదానికి అర్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనుము.**

**1×8=8**

i) తడవే లోరి పుళిందరాజ! చను మధ్యాహ్నంబు డాయంగన
యొ్యడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంతమై యుండఁగాఁ
బడు నీవుం గడు దస్సినాఁడ వటవీపంక్తి ప్రచారంబులన్,
విడు కోపం బిదె శాంతి గైకొనుము వాగ్వివాదమిం తేటికిన్

ii) ఈసును గోపము న్మదివహించి పులోమజ వేఁడిమాటకై
గాసిలి మేనసొమ్ముడిపి కన్నులఁగ్రమ్మెడునీటఁ జందనం
బోసరిలంగఁజేసి శిరమొయ్యన వంచి కపోలపాళిపైఁ
జే సమకొల్పి యొక్క యెడఁ జింతిలుచుండెడునంతలోపలన్

**9 క్రింది వానిలో ఒకదానికి అర్థసందర్భం తెలుపుము. 1×4=4మా**

i) భవనముల నెల్ల దయతోడ బ్రోవవలదె

ii) అంతదాక నిర్మేఘమైన ఆకాశం
ఆక్షణాన చిల్లి పడుతుంది.

**10 క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము. 1×8=8మా**

i) దైన్యభరితమైన బాలజీతగాని జీవనాన్ని కవి వర్ణించిన తీరు తెలుపుము.

ii) కిరాతుడు అర్జునుని యుద్ధానికి ప్రేరేపించిన తీరు వివరించుము?

**11 క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము. 1×8=8మా**

i) నాటక స్వరూపాన్ని తెల్పి ఏదైనా ఒక నాటకంలోని సామాజిక ప్రయోజనాన్ని వివరింపుము.

ii) శతక లక్షణాన్ని తెల్పి శతక వాఙ్మయ విశిష్టతను వికాసాన్ని వివరింపుము.

**12 క్రింది రెండు ప్రశ్నలకు జవాబులు ఇమ్ము. 2×4=8మా**

i) విశ్వనాధ వారి వ్యక్తిత్వాన్ని వివరింపుము?

ii) ధూర్జటి వారి ప్రబంధ రచనావైశిష్ట్యాన్ని వివరింపుము

iii) శ్రీశ్రీ అభ్యుదయ దృక్పథం తెలుపుము.

*****